## ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



5 లో




# సూర్య

దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్


హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 5 | మార్చి | 2025 | పేజీలు : 19




# విజయోస్తు..

- ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం
- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- అన్ని కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాట్లు
- కేంద్రాన్ని గుర్తించేలా హాల్ టికెట్ల పై క్యూ ఆర్ కోడ్
- పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు
- 5 నిమి షాల గ్రేస్ టైమ్



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి (బుధవారం) నుండి మొదలుకా నున్నాయి. ముసుపెన్నడూ లేని విధంగా ఈ సారి అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా ఎక్కడి నుంచైనా అధికారులు పర్యవేక్షించేందుకు వీలు కలగనుంది. అటు హైదరాబాద్ ఇటు జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల పుటేజీని ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. తద్వారా ఆక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు. పరీక్ష కేంద్రం సామర్థ్యం ఆధారంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

### 5 నిమిషాల గ్రేస్ టైమ్ ...

ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరుగుతాయని , విద్యార్థులను 8 గంటల నుంచే అనుమతిస్తామని తెలిపారు. అయితే ఉదయం 9 తరువాత 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా అనుమతించనున్నారు. విద్యార్థులకు 1,2 నిమిషాల నుంచి 5 నిమిషాల వరకు గ్రేస్ టైమ్ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్షా సమయం కంటే ముందే పరీక్షా

మిగతా 2లో..

## రామప్పకు విదేశీ పర్యాటకులు రాక...

ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఏప్రిల్ 20 లోపు పనులు పూర్తి చేయాలని

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశం

2 లో





## పైసా వసూలు చేస్తే పని ఖతమే

పథకాల అమలులో లీడర్ అయినా క్యాడర్ అయినా పైసా వసూలు చేస్తే ఉపేక్షించేది లేదు

ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే మన కర్తవ్యం

ఇందిరమ్మ ఇళ్ళలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

నిజమైన అర్హులను గుర్తించండి..పథకం అందించండి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

6 లో

మామునూరు ఎయిర్ పోర్ట్ భూ సర్వేను

## అడ్డుకున్న రైతులు

ఎయిర్ పోర్ట్ రావడం సంతోషమే

మా బాధలు పట్టించుకున్న నాథుడే లేడు

మంత్రి,ఎమ్మెల్యే, కలెక్టర్‌లది తలో మాట

మాకు న్యాయం చేస్తానంటే సర్వేకు అంగీకరిస్తాం

2 లో



# విజయోస్తూ....

మొదటి పేజీ తరువాయి..

కేంద్రాలకు వస్తే ఓఎంఆర్ షీట్ ప్రశాంతంగా నింపు కోవచ్చని , హడావుడి ఉండదని, ఒత్తిడి ఉండదని అధికారులు తెలిపారు. అందుకే ఉదయం 8. 45 గంటల వరకు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకో వాలని సూచించారు.

**ఇంటర్ హాల్ టికెట్ పై క్యూ ఆర్ కోడ్ ...**

ఇంటర్ బోర్డు ఈ విద్యా సంవత్సరంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇంటర్ చదువుతున్న విద్యార్థుల సౌలభ్యం కోసం ఇంటర్ బోర్డు నూతనంగా క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమలు చేసింది. పరీక్షా కేంద్రం అడ్రస్ తెలియక పోయినా దారి తప్పినా విద్యార్థులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. పరీక్ష కు హాజరయ్యే విద్యార్థుల సమస్యలు, సందేహాలను తీర్చేందుకు ఇంటర్ బోర్డు క్యూఆర్ కోడ్ తో హాల్ టికెట్లు జారీ చేసింది. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగానే పరీక్షా కేంద్రం , అడ్రస్ , విద్యార్థి ఉన్న ప్రాంతం నుంచి సెంటర్ ఎంత దూరంలో ఉంది ... ఎన్ని నిమిషాల్లో చేరుకోగలరో సూచిస్తుంది.

**పకడ్బందీగా జరిగేలా...**

ఉమ్మడి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా హైపవర్ కమిటీ, డిఈసీ లతో పాటు, ఫ్లయింగ్ స్వా డ్ బృందాలు, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. పరీక్షల నిర్వహణకు నియమించిన ఇన్విజిలేటర్లలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు.

## రామప్పకు విదేశీ పర్యాటకులు రాక



వెంకటాపూర్, రామప్ప మార్చి 4 (మేజర్ న్యూస్ సూర్య) : యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని రామప్ప లో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి ధనరాజ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జీ, తదితరులు పాల్గొన్నారు.



# మామునూరు ఎయిర్ పోర్ట్ భూ సర్వేను అడ్డుకున్న రైతులు

వరంగల్ ప్రతినిధి మార్చి3 మేజర్ న్యూస్(సూర్య): మామునూరు ఎయిర్ పోర్ట్ కింద భూములు కోల్పోతున్న రైతులు న్యాయం చేయాలని మంగళవారం ఉదయం రోడ్డెక్కి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.మామునూరు విమానాశ్రయానికి అవసరం మేరకు కావాల్సిన భూములను రైతుల నుండి సేకరించాల్సిన భూముల కోసం రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ప్రణాళికలు రూపొందించారు.ఈ మేరకు భూములను సేకరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికే 696 ఎకరాలు గతంలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కి కేటాయింపులు జరిగాయి.కొత్త రన్ వే, టెర్మినల్స్ నిర్మాణం కోసం అదనంగా 253 ఎకరాల భూమి అవసరం ఏర్పడింది.ఈ విమానాశ్రయం పనులను చేపట్టేందుకు ఎయిర్ పోర్ట్ అథారిటీ వారు సిద్ధంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పూర్తి చేసి అప్పగిస్తే అతి త్వరలో విమానం ఎగిరే అందుకు సిద్ధం చేస్తామని కేంద్ర పౌరవిమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. దీంతో భూ సేకరణను ప్రభుత్వం వేగవంతం చేసింది.అందులో భాగం గానే మంగళవారం ఉదయం ఆర్డీవో సత్య పాల్ రెడ్డి,తహశీల్దార్ నాగేశ్వరావు అధ్వర్యంలో గుంటూరు పల్లి,గాడిపెల్లి, నల్లకుంట,నక్కలపల్లి గ్రామంలో సర్వేకు వెళ్లగా భూములు కోల్పోతున్న రైతులు మాకు న్యాయం చేసినంకనే సర్వే చేపట్టాలని రోడ్డు పై ధర్నా చేపట్టారు.తమకు న్యాయం చేయాలని స్థానిక రైతులు ఆందోళనలను ఉధృతం చేశారు.



మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ లది తలో మాట...రైతుల్లో ఆందోళన



మామునూరు ఎయిర్ పోర్ట్ రావడం మా గ్రామాల రైతులకు,ప్రజలకు సంతోషమే,కాని మా బాధలు విన్న నాథుడు లేడని ఆవేదన చెందారు.ఇన్ని రోజులు ప్రతి ఒక్క లీడర్లు,అధికారుల దగ్గరికి తిరిగిన మా భాధాలు కాని,మా మాటలు వినడానికి కనీసం స్పందించలేదని అన్నారు.గతంలో మంత్రి కొండా సురేఖ ఎయిర్ పోర్ట్ కింద భూములు కోల్పోతున్న రైతులకు భూమి కి భూములు ఇచ్చి అన్ని విధాల సౌకార్యాలు కల్పిస్తామన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గతంలో జరిగిన సమావేశంలో రైతులు ఇస్తున్న భూములకు మాత్రం భూములు ఇవ్వడం కుదరదని చెప్పారు.అలాగే కలెక్టర్ రోడ్డు కోల్పోతే ఈ నాలుగు గ్రామాలకు కలుపుకొని అనుకూలమైన రోడ్డు మార్గం నిర్మిస్తామని మాట ఇచ్చారు.దానికి కూడా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాత్రం రోడ్డు వేయడం కుదరని చెప్పడం మాకు బాధ కల్గించిందని రైతులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా మా భాదాలు అర్థం చేసుకొని రోడ్డు మార్గం చూపాలని,ఎకరానికి 4 నుంచి 5 కోట్లు ఇవ్వాలని కోరుతూ రైతులు,మహిళలు ఆందోళనకు దిగి సర్వే అడ్డు కున్నారు. రైతులు ఆందోళనలో బారీగా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.సమాచారం అందిన వెంటనే పోలీసులు మోహరించి ధర్నా కు ఏలాంటి అనుమతి లేదని రైతులను ఆపే ప్రయత్నం చేశారు.అయిన భూములు కోల్పోతున్న తమకు సరైన న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# రైతు బీమా పథకం ఎగవేతకు కాంగ్రెస్ కుట్ర

**రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట, మార్చి 4, మేజర్ న్యూస్ (సూర్య): రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారు, మరణించిన రైతులకు రైతు బీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు నెలలుగా రైతులకు చెల్లించవలసిన 438 కోట్ల వడ్ల బోనస్ ఎగవేతకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులు బోనస్ పైసలు అడుగుతున్నా రని వడ్ల కొనుగో లు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తూ , కౌలు రైతుల విచారణ పేరు మీద కాల యాపన చేస్తున్నారు అని అన్నారు.నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన రెండో విడత పంట నష్టపరిహారం 2630 మందిరైతులకు డబ్బుల చెల్లింపు జరగలేదు.రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే మిగిలి ఉంది. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే ఢిల్లీ యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి అని హెదవ చేశారు.రైతు బీమా కోసం ఎల్ఐసీ ప్రీమియం చెల్లించని రేవంత్ సర్కార్ రూ.750 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్ పెట్టిన ప్రభుత్వం అని అన్నారు.రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారు, మరణించిన రైతులకు రైతు బీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం ఉంది అన్నారు.రాష్ట్రంలో దాదాపు 3 వేల రైతు కుటుంబాలకు అందని రైతు బీమా పరిహారం. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడొద్దు అని కేసీఆర్ ప్రభుత్వం రూ.5 లక్షల రైతు బీమా పరిహార పథకాన్ని ప్రవేశపెట్టి, 40 లక్షల రైతులకు ప్రతీ సంవత్సరం ఆగస్టు నెలలో రూ.1,450 కోట్ల ప్రీమియం చెల్లించేది ఈ ప్రభుత్వం మాత్రం చెల్లించడం లేదు అని అన్నారు.రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సుమారు రూ.750 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టాడు. సకాలంలో ప్రీమియం చెల్లించనందు వలన రైతు బీమా మంజూరు ఆలస్యం అవుతుంది, దాదాపు 3 వేలకు పైగా కుటుంబాలకు రైతు బీమా పరిహారం దక్కలేదు.ఒక వైపు కాంగ్రెస్ తెచ్చిన కరువుతో జనాలు గోస పడుతుంటే కనీసం వారు చనిపోయాక రైతు బీమా కూడా ఇవ్వట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అన్నారు.



## ఈనెల ఆరవ తేదీన జరిగే మిర్చి రైతుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

### రైతు సంఘం రాష్ట్ర నాయకులుతుమ్మల వెంకటరెడ్డి

వెంకటాపురం నూగూరు మార్చి 4 సూర్య మేజర్ న్యూస్ : ఈ నెల ఆరో తేదీ నా జరిగే వెంకటాపురం మండల కేంద్రంగా జరిగే మిర్చి రైతుల జిల్లా స్థాయి సదస్సును రైతాంగం జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం నాడు ఆయన అనేక గ్రామాలు పర్యటించి మిర్చి కళలను సందర్శించి రైతాంగం సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 25 వేల ఎకరాలపైగా రైతులు మిర్చి పంటలను సాగు చేస్తున్నారని గత రెండు సంవత్సరాలగా కనీస గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దీనికి తోడు ప్రకృతిలో వచ్చే మార్పులు వైరస్ నల్లి తెగులు తో పాటు దిగుబడి రాకపోవడంతో మిర్చి రైతులను కుంగదిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎకరానికి 20 కింటాలు పండించిన రైతులను వేళ్లపై లెక్కపెట్టొచ్చని అన్నారు మిర్చి సాగుకు ఎకరానికి రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు పెట్టుబడులు అవుతున్నాయని రైతాంగం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు ఎకరానికి కింటాకు 25వేల రూపాయలు ప్రభుత్వం మే చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోట నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహ చారి, రైతు సంఘం నాయకులు జిమ్మిడి బాబురావు, రాములు ,ప్రవీణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలి


### పిహెచ్సి వైద్యాధికారి వినయ్ భాస్కర్

### ఏఎన్ఎం, ఆశావర్కర్లకు డెమో ప్రోగ్రాంతో అవగాహన



మల్హార్, మార్చి 04 మేజర్ న్యూస్ సూర్య : 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్సి వైద్యాధికారి వినయ్ భాస్కర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన 108 అంబులెన్స్ వినియోగం పై 108 ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, భూపాలపల్లి జిల్లా మేనేజర్ మేరుగు నరేష్ యాదవ్ లతో కలిసి ఏఎన్ఎం, ఆశావర్కర్లకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ లో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించారు. అదేవిధంగా 108 సర్వీస్, 102, నియోనటల్ సేవలు, ఎఫ్ హెచ్ ఎస్ (పార్థివ వాహనం) సర్వీస్ ఎలా ఉపయోగించుకోవాలని అనే అవగాహన పై డెమో ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల పిహెచ్సి హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, 108 ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్, పైలెట్ పైడాకుల సంపత్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### చిన్నకోడెపాకలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి, కంఠమహేశ్వర స్వామి వారి దర్శనం

కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 04,మేజర్ న్యూస్ (సూర్య): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామంలో రెండు రోజుల క్రితం ప్రతిష్టించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి, కంఠమ హేశ్వరస్వామి వారిని మంగళవారం ఎమ్మెల్యే జీఎస్సార్ స్థానిక కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులతో కలిసి దర్శించుకున్నారు.ముందుగా ఎమ్మెల్యే కు స్థానిక నేతలు,గౌడ కులస్తులు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... రేణుకా ఎల్లమ్మ తల్లి, కంఠమహేశ్వరస్వామి వార్ల ఆశీస్సుల తో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.దైనందిన జీవితంలో ప్రజలు ఒత్తిడికి గురికాకుండా ధర్మకార్యాల్లో పాల్గొనాలని, సమాజానికి మేలు జరిగే విధంగా పూజాదికాలు, యజ్ఞయాగాలు వంటి ఆధ్మాత్మిక క్రతువులు నిర్వహించాలని సూచించారు.ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.భక్తుల పాలిట కొంగు బంగారంగా రేణుకా ఎల్లమ్మ తల్లి



నిలిచిందన్నారు.చిన్నకోడెపాక గ్రామంలో ఆలయాల అభివృద్ధి,గ్రామ అభి వృద్ధి కొరకు తన వంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ దర్శన కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య,జిల్లా నాయకులు పున్నం రవి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పంగ ఐలయ్య,కుల పెద్ద మనుషులు తడక ప్రదీప్,తడక రమేష్,నాయకులు గట్టు ప్రదీప్,తోకల సురేందర్ రెడ్డి,బుర్ర రవి,కునూరు రాజేష్,ప్రశాంత్,రాకేష్,కర్ణాకర్, మోట పోతుల కిరణ్,గౌడ కులస్థులు,కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాగల్లు హైస్కూలులో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్టేషన్ ఘనపూర్,మార్చి04,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులచే స్వయంపాలనా దినోత్సవాన్ని నిర్వ హించారు. పదవ తరగతిలో విద్యార్థులందరూ బోధనా, బోధనేతర విధుల్లో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్టులకు వృత్తి పట్ల గౌరవం, పనిలో అనుభవంతో పాటు అంకి తభావం పెరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు జి. కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో గాశాగ అక్షయ్, ఎంఈవో కొమ్ము నిఖిల్,హెచ్ ఎం గా కందుల తేజస్విని, ఆఫీస్ సబార్డినేట్ గా కాయితాల సాత్విక అలాగే 30 మంది విద్యార్థులు సబ్జెక్టు టీచర్లుగా ఎన్ సిసి టీచర్,పీఈటిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉపాధ్యాయులకు చక్కటి






సూచనలు ఇవ్వడానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి నేతృత్వంలో కమిటీ ని వేయడం జరిగింది. కమిటీలో ఓరుగంటి పరమేశ్వరి ,సాదు వెంకటేష్ ,ఏపూరి సోమరాజు ,పానుగంటి లలితకుమారి ఉన్నారు .న్యాయ నిర్ణేతలుగా జిడిగం రాజేంద్రప్రసాద్ ,కానుగంటి రంజిత్ కుమార్ ,చిట్యాల విజయకుమారి పాల్గొన్నారు. విద్యార్థులు తమ తమ అనుభవాలను తెలువుతూ విద్యార్థులకు పాఠాలు భోదించే సమయంలో వారిని కంట్రోల్ చేయడంలో ఉపాధ్యాయులు పడే శ్రమ గురించి తమకు అనుభవం ద్వారా తెలిసిందన్నారు. కావున విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను అల్లరి చేయకుండా ఏకాగ్రతతో వినాలని తోటి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఉపాధ్యాయ కార్యదర్శికొల్లూరు ప్రకాశం తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**-జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం సెంటర్లను**

**పరిశీలించిన కలెక్టర్,జిల్లా ఎస్పీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4,మేజర్ న్యూస్ (సూర్య ):నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం అన్నారు. జిల్లాలో (20) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్మీడియట్, ఒకేషనల్ కలిపి (9317) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, చీఫ్ సుపర్డెంట్స్ (20)మంది, డిపార్మెంట్ అధికారులు (20) మంది తదితర సిబ్బందితో కలిసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనీ సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం పట్టణంలోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్, లను జిల్లా సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.క్లాస్ రూమ్లు, పరిసరాలను కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, ల్యాబ్, తదితర గదులను తనిఖీ చేశారు. పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్ ఆర్డిఓ కె.కృష్ణవేణి,



డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి, సంబంధిత విభాగాల సిబ్బంది అందరూ ఉన్నారు.







## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

**జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు హాజరు కానున్న**

**3793 మంది విద్యార్థులు**

**10 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 4 (మేజర్ న్యూస్) : నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 5 నుండి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. బుధవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా 3793 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా వీరి కోసం జిల్లా వ్యాప్తంగా 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఇంటర్ పరీక్షలు సాఫీగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు జిల్లా అధికార యంత్రం పూర్తి చేసింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పరీక్ష సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు పరీక్షా సమయంలో ఇలాంటి విద్యుత్ కోతలు లేకుండా ట్రాన్స్కో అధికారులను జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు అధికారులు సమన్వయంతో ఇంటర్ పరీక్షలు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో కొనసాగించేందుకు జిల్లా కలెక్టర్ అని ఏర్పాట్లు చేశారు కాగా మాస్ కాపీ నిర్వహించేందుకు సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో కట్టుదిట్టపోయిన పర్యవేక్షణ అధికారులు చేపట్టనున్నారు.

## కొడవటంచ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**జాతర నిర్వహణపై అధికారులతో సమీక్ష**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 04 మేజర్ న్యూస్: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, కొడవటంచలో ఈ నెల 9 నుండి 26వరకు జరుగనున్నబ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూఎస్, సింగరేణి, ఆర్ అండ్ బి, సమాచార, దేవాదాయ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక విధుల నిర్వహణకు గ్రామ సిబ్బందిని డిప్యూట్ చేసి, పారిశుద్యం, పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ చేయడంతో పాటు పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు.దేవాలయ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో దుమ్ము లేవకుండా భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు ద్వారా నీళ్లు చల్లే పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామంలోని అన్ని రహాదారుల్లో వీధి లైట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే చెరువు వైపు, పార్కింగ్ స్థలాలు, భక్తుల వుండే జాతర స్థలాల్లో తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే కొడవటంచ బైపాస్, రేపాక కొడవటంచ రోడ్ గూడప్పల్లి-కొడవటంచ దారులలో అడ్డంగా ఉన్న పొదలు ముళ్ళ పొదలు తొలగించి, మొరం పోసి గుంతలు పూడ్చే పనులు పూర్తి చేయాలని సూచించారు. తాత్కాలిక బస్టాండ్ భక్తుల వాహన పార్కింగ్ స్థలాలను గుర్తించి భక్తులకు అందుబాటులోకి





తేవాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలు సౌకర్యార్థం స్నాన ఘట్టాల వద్ద బట్టలు మార్చుకొనే గదులు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. జాతర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పర్యవేక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎటువంటి ఆటంకం కలగకుండా 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో ఉండే ప్రదేశాల్లో లైటింగ్ కొసం అవసరం ఉన్నచోట క్రొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో భక్తుల సౌకర్యార్థం అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు, వైద్య సిబ్బంది 24 గంటలు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, ఓ ఎస్ డి బోనాల కిషన్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డీవో రవి,,ఈఓ మహేష్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్‌డాక్టర్ సత్య శారద

వరంగల్ , మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యసారద తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ నుజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ఇతర బాద్యులకు, మహిళా అధికారులకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆదివారం సెలవు ఉంటుంది, కానీ మహిళలకు సెలవు అనేది ఉండదని తెలిపారు.నిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం శాఖ పరమైన అభివృద్ధి లో భాగంగా ఒక మహిళ నిరంతరం, అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు. స్ట్రెస్ అనేది మహిళల కే కాదు పురుషుల్లో కూడా ఉంటుందని, పురుషులకు కూడా హెల్త్ క్యాంప్ అవసరమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని మనకోసం మనం ఆలోచించినప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతామని ఈ సందర్భంగా మహిళలకు సూచించారు. అనంతరము అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఉద్యోగి పరిస్థితుల ప్రభావం వలన ఎన్నో టెన్షన్స్ కి గురవుతారని తెలిపారు. వాటిని అధిగమించాలంటే మోటివేషనల్ క్లాస్ తప్పనిసరి అని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు వృత్తిపరమైన బాధ్యతల తో పాటు కుటుంబ బాధ్యతల వలన తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని, ప్రతి మహిళ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, ప్రతి 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీజీవో అసోసియేషన్ మహిళా అధికారుల సంక్షేమానికి ప్రత్యేకంగా మహిళ విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మెడికోవర్ హాస్పిటల్స్ వరంగల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వారి యొక్క హెల్త్ చెక్ చేసుకోవడమైనది. ఈ క్యాంపులో డాక్టర్ మౌనిక రాజ్ గైనకాలజిస్ట్ , కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ ఉద్యోగులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించారు. హెల్త్ క్యాంపులో బీపీ, షుగర్, ఈ సి జి, పాప్ స్మియర్ టెస్టులు నిర్వహించారు. హెల్త్ క్యాంపుకు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి , ఆర్డీవో నర్సంపేట ఉమారాణి , డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ కౌసల్య , డిపిఓ కల్పన, ఇతర జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి , కార్యదర్శి ఫణి కుమార్, సహా అధ్యక్షుడు అనురాధ , నీరజ , హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, ట్రెస్సా జిల్లా అధ్యక్షులు తాసిల్దార్ రాజకుమార్, నాన్ గెజిటెడ్ సంఘం అధ్యక్షులు రామ్ కిషన్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.








# విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి

## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప కేంద్రం నిర్వహణ తీరును, ఫ్యూజ్ కనెక్షన్, విద్యుత్ డిమాండ్, తదితరాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లాగ్ బుక్ ను తనిఖీ చేసి, రికార్డుల్లో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, అలాగే ఆన్లైన్ లో కూడా పొందుపరచాలన్నారు. విద్యుత్ ప్రజావాణి గురించి ఆరా తీశారు. విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ట్రిప్ అయితే వెంటనే స్పందించాలని, వేసవి కాలంలో ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, విద్యుత్ కొరత రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యుత్ అధికారులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 10 సబ్ స్టేషన్ లు ఉన్నాయని, సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. తనిఖీ లో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ రాకేష్, ఆపరేటర్ నయీం, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హనుమకొండ, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట శాసన సభ్యులు కె. ఆర్ నాగరాజు కు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సుబేదారి లోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన ఎంపీ కె. ఆర్ నాగరాజు కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కె. ఆర్ నాగరాజు కు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉండాలని, ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్రావు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చొరవతో జాతీయ రహదారి కి మోక్షం



**మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**జేసీబీ సహాయంతో రోడ్ మరమ్మతులు చేపిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**పోలీస్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు ,ధన్యవాదాలు**

**పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి 25 సంవత్సరాల తరువాత తెరుచుకున్న సందర్భంగా హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు,ముగ్గులతో అలంకరణ**





ఏటూరునాగారం. మార్చి 4.మేజర్ న్యూస్ సూర్య :ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మంగళవారం రోజున పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి 25 సంవత్సరాల తరువాత మంత్రి సీతక్క కృషితో తెరుచుకున్న సందర్భంగా హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు మరియు సహకరించిన మంత్రి సీతక్క కి,తెలంగాణ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటాలకు క్షిరాభిషేకం చేసి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ...25 ఏళ్ల తరువాత తెరుచుకున్న రోడ్డు,పోలీస్ స్టేషన్ ముందు నుంచి 25 ఏళ్ల తరువాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది. 2001 లో నక్సల్స్ పోలిస్ స్టేషను పై దాడి చేసి ఐదుగురిని, హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుండి ఉండటంతో, మందుపాతర్లను, ట్రాక్టర్లలో అమర్చి పేల్చి వేసారు. అప్పటి నుండి దాదాపుగా ఇరవై అయిదు ఏళ్ల తరువాత మార్గం సుగమైంది. దీంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వాహనదారులు, ప్రజలు,సీతక్క గారికి మరియు పోలీస్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు,ధన్యవాదములు తెలిపారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి మరమ్మతులు చేపిస్తున్నామని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,ట్రాన్స్పోరట్స్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,కన్నాయిగూడెం మండల అప్సర్ పాషా,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,దేవులపల్లి విజయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కర్ల అరుణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధికా,గికూరు భాగ్య,చేల వినయ్ కుమార్,మామిడి రాంబాబు,ఈసం నర్సయ్య ,సలీమ్ ,వంగపండ్ల రవి,మాజీ వార్డ్ మెంబెర్ కొండగొర్ల నర్సింంహులు, పడిదాల హన్మంత్,కె రంజిత్,జోడే నర్సయ్య,వెలగందుల మాధవ్,జాడి సత్యనారాయణ ,తాళ్లపెల్లి నరేందర్,నగవత్ కిరణ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గణేష్,చంటి,తిప్పనపెల్లి రవీందర్, సుదర్శన్,పాగా నాగరాజు ,వలస తిరుపతి,కుక్కల రాములు, కావిరి మొండయ్య, జాడి రామయ్య, జోడే నర్సయ్య,ఈసం జనార్ధన్,మాడుగురి ప్రసాద్,కందుకూరి రతన్,సాయిని శ్రీనివాస్,ఎండి సిరాజ్,కూరపాటి వేణు,కొప్పుల శ్రీనివాస్,శ్రవణ్, భరత్ ,వికాస్, రమేష్, సునీల్,ముజామిల్,అత్కూరి బిక్షపతి,సద్దాం,ఈసం హరి కృష్ణ, పరికి నర్సింగరావు,బెడిక రమేష్,నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.





# పైసా వసూలు చేస్తే పని ఖతమే





హనుమకొండ, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: పథకాల అమలులో లీడర్ అయినా క్యాడర్ అయినా పాసై వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పచ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగుస్తున్న క్రమంలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల మంజూరు అయినట్లు తెలిపారు. మంజూరు కొరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే నాయిని సూచించారు. ప్రతి డివిజన్ పరిధిలో ఉన్న నిజమైన అర్హులను ఎంపిక చేసి,ఇందిరమ్మ ఇళ్లు పథకంలో ఉండేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు . ప్రతి నాయకులు వార్డులలో ప్రతిరోజూ పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు, నాకు నాయకులు వారధిగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎక్కడైనా నిర్లక్ష్యం చేసిన,పైసలు వాసులు చేసిన సహించేది లేదని అన్నారు. ప్రజలు ఖచ్చితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత మనపై ఉందని వెల్లడించారు. న్యాయ బద్దంగా అభివృద్ధి, సంక్షేమం కోసమే పని చేయాలని మనం చేసే మంచిపైన పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వ సహకారం, నాయకులు సమన్వయం, ప్రజల ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం అన్ని సర్వేలలో మంచి ఫలితాలను రాబట్టిందని అన్నారు. భవిష్యత్ లో కూడా ఇలానే ఉండాలని నాయకులకు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు పేర్కొన్నారు. గడిచిన 14 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. సమస్యాత్మక గొడవలు, భూ పంచాయతీ సమస్యలపై నాయకులు ఆసక్తి చూపుతున్నారని మండిపడ్డారు. గత పాలకుల పోకడల్ని చూసి ప్రజలు విసిగిపోయారని అన్నారు.నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమావేశంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్,మామిండ్ల రాజు,సయ్యద్ విజయ శ్రీ రాజాలి,మానస రాంప్రసాద్,నెక్కొండ కవిత కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,అంబేద్కర్ రాజు,జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షుడు జనార్ధన్,జిల్లా ఆర్టిఏ సభ్యులు పల్లకొండ సతీష్ మరియు మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మహిళా నేతలు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ రాహుల్ శర్మ

### పరీక్షా కేంద్రాల పరిశీలన

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 04 మేజర్ న్యూస్: ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్షా హాళ్ళ పరిస్థితులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ మార్గదర్శకాల అమలును పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3,615మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమై మార్చి 25వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. జిల్లాలో 34 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఉండగా ప్రథమ సంవత్సరంలో 1,820, ద్వితీయ సంవత్సరంలో 1,795 మంది మొత్తం 3,615 మంది హాజరవుతున్నారని తెలిపారు. 220 మంది ఇన్విజిలేటర్లు, 16 మంది సీఎస్, డీఓలు,





మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించామని పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు ద్వారా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఉదయం, మధ్యాహ్న సమయాలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం 8008878060 ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, విద్యార్థులకు కావాల్సిన సమాచారం కొరకు ఫోన్ నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఏలాంటి సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, సెల్ ఫోన్స్, వాచీలు, కాలిక్యూ లేటర్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని ఆయన తెలిపారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రం ఏర్పాటు సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఓ ఎస్ డి బోనాల కిషన్ ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల ఎంపికను పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకానికి జిల్లాలో ఎంతమంది ఎంపికయ్యారని, ఎన్ని దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయనే తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఎంపికకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఈ పథకానికి తల్లితండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాముఖ్యతను ఇవ్వాలని తెలిపారు. అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాల రక్షా భవన్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం శ్రీనివాసులు,జి సునీత,ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 4 (మేజర్ న్యూస్): పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి అధికారులతో సమావేశమై రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా





సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రంజాన్ పండుగ రోజు షామియానాలు, తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని, రంజాన్ హోలీ, ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు 5 వేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని, అలాగే అన్ని మండల కేంద్రములలోని ఈద్గాలలోఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సిహెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్జ్ రహమతుల్లా బేగ్, హజీ అబ్దుల్లాహ్ బిన్ అహ్మద్ సయాద్ షకీల్, రియాజ్ మిర్జ, ఖుతుబుద్దీన్, అబ్దుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ

తొర్రూరు మార్చి 4 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని వెంకటాపురం గ్రామంలో నిమ్మల లలిత , అరిపిరాల గ్రామంలో సీ సీనియర్ నాయకులు ఇందిరమ్మకమిటీ సభ్యులు పులుగుజ్జ సోమనరసయ్య స్వర్గస్తులు కాగా మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రఘాడసానుభూతి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటదని, ఎవరు కూడా అధైర్య పడవద్దని ఆమె అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా, వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి దేవేందర్ రెడ్డి, యువజన నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ పురోగతి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశం పై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయ న్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. స్త్రీ, పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు. మహిళా సాధికారతను సాధించాలని ఆకాంక్షించారు . విద్యా,ఉద్యోగం, ఇలా ఏ రంగంలోనైనా మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. విభిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడి సాధించి నిరూపించుకోవాలన్నారు. స్త్రీ పురుషులు సమానం అనే భావన సమాజంలో






నెలకోనాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. సమాజంలో మహిళలు అనేక విధాలుగా హింసలను, అవమానాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నేటి అభివృద్ధి చెందిన సమాజంలోనూ అలాంటి పరిస్థితులు పోయి మహిళలకు సమున్నత స్థానం కల్పించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమాజంలోని బాలికలను, మహిళలను గౌరవించే విధంగా పెంచాలన్నారు. ఎలాంటి అంతరాలు లేకుండా బాలబాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని అన్నారు. నేడు సమాజంలో బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, విదేశాల్లోనూ విద్య, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. విభిన్న రంగాలలో మహిళల మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.యూనివర్సిటీ



ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ సమాజంలోని మహిళలను గౌరవించాలని అన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణించినప్పుడే సమాజం ఎదుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ సమాజంలో బాలబాలికలకు సమాన గౌరవం ఉండాలన్నారు. బాల బాలికలను సమానంగా తల్లిదండ్రులు పెంచాలన్నారు. భావి జీవితం కోసం ఒక ప్రణాళికతో లక్ష్యం కోసం బాలికలు బాగా చదవాలన్నారు. బాలికలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు సాధికారతను సాధిస్తున్నారని తెలిపారు. ఎంచుకున్న ఏ రంగంలోనైనా ముందుకెళ్లాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని మహిళలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మహిళా అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను గుర్తించాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్)-2025 నిర్వహణకు జిల్లాలో పరీక్ష కేంద్రాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మే 4న జరిగే 'నీట్' పరీక్ష నిర్వహణ, సెంటర్ల ఎంపిక, కనీస సౌకర్యాల కల్పనపై మంగళవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షకు హన్మకొండ, వరంగల్ జిల్లాల్లోని సుమారు 6300 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి అవసరమైన సెంటర్లు , 20 గదుల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను గుర్తించాలని తెలిపారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్, తాగునీరు, సీసీ టీవీల పర్యవేక్షణ, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉండే వాటిని పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ



విజయలక్ష్మి, డిఈఓ జ్ఞానేశ్వర్, పరీక్షల కోఆర్డినేటర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించాం

### రాష్ట్ర చీఫ్ సెక్రెటరీకి నివేదించిన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: నీ పరీక్ష కేంద్రాలను పరిశీలించామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి నివేదించారు. మంగళవారం నీట్ పరీక్షల ఏర్పాట్లపై హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్ లను టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 3 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. సిద్దిపేట రోడ్ లోని గీతాంజలి, హైదరాబాద్ రోడ్ లోని సెయింట్ మేరీస్ పాఠశాలలను, హైవే ప్రక్కన ఉన్న క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలను డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా నుంచి 850మంది విద్యార్థులు నీట్ పరీక్ష కు హాజరవుతున్నందున పరీక్ష నిర్వహణ కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులను స్వయంగా సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్ష రాసేందుకు విశాలమైన గదులలో గాలి, వెలుతురు తో పాటు కూర్చొని పరీక్ష వ్రాసేందుకు బెంచీలు, కుర్చీలు ఉన్నాయన్నారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించామన్నారు. భద్రత దృష్ట్యా ప్రహారి గోడ ఉందన్నారు. విద్యుత్ సరఫరా, తాగునీరు, మూత్రశాలల సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని ఎంచుకొని అందుకు అనుగుణంగా చదవాలి

**ఆరోగ్యాన్ని అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవాలి**

**పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి**

**తన స్వీయ అనుభవంతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని మేల్కొలుపు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



పాలకుర్తి, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: లక్ష్యాన్ని ఎంచుకొని అందుకు అనుగుణంగా చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని బాషారత్ ఫంక్షన్ హాల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు గాను చేపట్టిన వినూత్న కార్యక్రమమైన విజయోస్తు లో భాగంగా మండల స్థాయి ప్రేరణ₹ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ పాల్గొనగా అధికారులు పూలమొక్కలు అందించారు. విద్యార్థులు కలెక్టర్ ను ఘనంగా స్వాగతించారు. అనంతరం సరస్వతి దేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఆరున్నర గంటలు నిద్రపోవాలని, అప్పుడే మెదడు పని తీరు మెరుగ్గా పనిచేస్తుందని తెలిపారు. చదివినవి గుర్తుంటాయన్నారు. సమయానికి తగ్గట్లుగా ఆహారం తీసుకోవాలని, సురక్షిత తాగునీరు సేవించాలని, ప్రతి రోజూ రివిజన్ చేసి పరీక్షలకు సన్నద్ధం కావాలని, చేతిరాత ద్వారా ప్రదర్శన నైపుణ్యాలను అలవర్చు కోవాలన్నారు. రానున్న ప్రీ-ఫైనల్ పరీక్షలు ఎంతో కీలకమని, ఆ పరీక్షలను సమయానుగుణంగా రాయాలని, ఇచ్చిన 3 గంటల్లో మూడు సెక్షన్ ల వారీగా ప్రశ్నలకు సమాధానాలు రాయాలని తెలిపారు. బిట్ పేపర్ కూడా పూర్తిచేయాలన్నారు. విజయోస్తు గణితం స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ లోని అన్ని అంశాలను క్షుణ్ణంగా సాధన చేయాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, చురుకైన పద్ధతిలో పరీక్షలకు సిద్ధం కావాలని, తెలివిగా వ్యవహరించాలని, వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ఎక్కువ దృష్టి సారించాలని తెలిపారు. భయాన్ని వీడాలని, ఉన్న ఈ తక్కువ సమయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయరాదని, వంద శాతం ఫలితాలు సాధించాలని అన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా చదవాలని, అందరికీ వార్షిక పరీక్షల శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల భయాన్ని విద్యార్థుల్లో నుంచి తొలగించే విధంగా కౌన్సెలింగ్ కోసం ఉపాధ్యాయులను నియమించాలని, వారికి ఈ కౌన్సిలింగ్ ద్వారా ఉత్ప్రేరణ కలిగించాలని, ఏదైనా సబ్జెక్టులో వెనుకంజలో ఉండే విద్యార్థులను దత్తత తీసుకొని, అటువంటి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చదివించాలని తెలిపారు. అందుకు తగిన ప్రణాళిక కార్యాచరణను తయారు చేయాలని ఉపాధ్యాయులకు, అధికారులకు సూచించారు. అంతకు ముందు విద్యార్థులతో మమేకమై గణితంలోని పలు అంశాలపై ప్రశ్నలు అడిగారు. అందుకు గాను విద్యార్థులు సమాధానమిస్తూ గణితంలో గల గ్రాఫ్స్, మెన్సూరేషన్, పాలినామియల్స్, స్టాటిస్టిక్స్, సెట్స్, తదితర అంశాల గురించి కలెక్టర్₹ కు వివరించారు. కార్యక్రమంలో డీఈఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రాములు, ఏఎంఓ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






### ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాల్లో

## గుంపులుగా ఉండటం నిషేధం

**163 బిఎన్ఎన్ఎస్ చట్టం అమలు**

**ర్యాలీలు సభలు ధర్నాలు సమావేశాలు ఊరేగింపులు నిషేధం**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



హనుమకొండ సూర్య ప్రతినిధి ,మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి (బుధవారం) నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సదా సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టం అమలు అవుతుం దని పోలీస్ కమిషనర్ తెలిపారు. నేటి నుండి గుంపులు ఉండడం, ర్యాలీలు, సభలు, ధర్నాలు,సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించినట్లు తెలిపారు. అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

హనుమకొండ, మార్చి 04 ,మేజర్ న్యూస్ సూర్య: మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడల పోటీల నుహనుమకొండ కలెక్టరేట్ లోని లాండ్ లోని టీజీవో భవన్ లో జిల్లా కలెక్టర్





ప్రావిణ్య ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర ఉపాధ్య క్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ,జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి , కార్యదర్శి ఫణి కుమార్, సహ అధ్యక్షుడు అనురాధ , నీరజ , హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, మాధవి, శ్రీలక్ష్మి, శ్రీ ప్రియ, చేతన, హేమలత, కిరణ్మయి, హేమలత, తన్మయి, అరుణ, పవిత్ర, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లైన్మేన్ దినోత్సవం

స్టేషన్ ఘనపూర్, మార్చి04,మేజర్ న్యూస్(సూర్య): లైన్మేన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న టిఎస్ఎన్పి డిసిఎల్ పరిధిలోని ఆపరేషన్ అండ్ మెంటనెన్స్ విధ్యుత్ సిబ్బందిని ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం స్టేషన్ ఘనపూర్ టౌన్ సెక్షన్ విద్యుత్ సిబ్బందిని సెక్షన్ ఆఫీసర్ ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పగిడిముంతల శంకర్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్మేన్ వ్యవస్థ అనేది విద్యుత్ సంస్థకు వెన్నెముఖ లాంటిదని లైన్మెన్లు ఫీల్డులో నిరంతరం కృషి చేస్తుంటేనే సంస్థ మనుగడకు ఊపిరి అందుతుందన్నారు. నిబద్ధత





నిజాయితీతో పనిచేసే వారిలో ముందు వరుసలో ఉండేది లైన్మెన్లు అని అన్నారు. ఈసందర్భంగా టౌన్ సెక్షన్ లైన్మెన్ స్థాయి ఉద్యోగులను వారు ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మర్ సేఫ్టీ గురించి లైన్మెన్ లు ఎర్త్ కుండీలలో నీళ్ల నింపారు.ఈ కార్యక్రమంలో టౌన్ సబ్ ఇంజనీర్ కుమారి బొల్లు హరిత,ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లకావత్ రామాచారి,లైన్మెన్లు వాసం శ్రీధర్,అల్లం సదన్,సురేందర్ రెడ్డి,పన్నీరు సందీప్,ఎండి అన్వర్ పాషా,యుగేందర్ అసిస్టెంట్ లైన్మెన్లు నాగరాజు,అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## దేశానికే తెలంగాణ రోల్ మెడల్

### పసుల రమేష్

పరకాల, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య, కులగనణ సర్వే, ఎస్సీ వర్గీకరణ తో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని స్థానిక మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు 10వ వార్డులో స్థానిక మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పసుల లావణ్య రమేష్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన, ఎస్సీ వర్గీకరణ తో పాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, పరకాల మున్సిపాలిటి మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ఇంటర్ పరీక్షలు

### జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు హాజరు కానున్న

### 3793 మంది విద్యార్థులు

### 10 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 4 (మేజర్ న్యూస్) : నేటి నుండి ఇం టర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 5 నుండి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. బుధవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా 3793 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా వీరి కోసం జిల్లా వ్యాప్తంగా 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఇంటర్ పరీక్షలు సాఫీగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు జిల్లా అధికార యంత్రం పూర్తి చేసింది.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పరీక్ష సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు పరీక్షా సమయంలో ఇలాంటి విద్యుత్ కోతలు లేకుండా ట్రాన్స్కో అధికారులను జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు అధికారులు సమన్వ యంతో ఇంటర్ పరీక్షలు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో కొనసాగించేందుకు జిల్లా కలెక్టర్ అని ఏర్పాట్లు చేశారు కాగా మాస్ కాపీ నిర్వహించేందుకు సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో కట్టుదిట్టపోయిన పర్యవేక్షణ అధికారులు చేపట్టనున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పుట్ట



మల్హార్,మార్చి 04 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు దుర్గమ్మ, ఇందారపు మల్లేష్ (హనుమంత్ మల్లెష్ ), కిషన్ రావు పల్లి గ్రామానికి చెందిన తోట చంద్రయ్య, అజ్మీర రాజు కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెపుతూ ఎల్లా వేళలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గోనే శ్రీనివాస రావు, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మండల బిఆర్ఎస్ నాయకులు అక్కపాక సమ్మయ్య, బూడిద మల్లెష్, నార రమేష్, అజ్మీర బాలాజీ నాయక్, మంథని సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుగులు వెంకటేశునికి అష్టదల పాద పద్మారాధన పూజ



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్), మార్చి 04,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని గుట్టపై గల గుడిలో కొలువై ఉన్న శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామికి మంగళవారం అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించడం జరిగింది. దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు , కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించిపూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్ ,అర్చకులు బి .రవీందర్ శర్మ , సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ యువజన పర్తియాత్ర విజయవంతం చేయండి



టేకుమట్ల మార్చి 04 మేజర్ న్యూస్ సూర్య: పుట్టపర్తిని కేంద్రంగా చేసుకుని ప్రపంచ మానవాళికి ఆధ్యాత్మిక ప్రబోధను, మహోన్నత సేవలను అందించిన పుణ్యమూర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు నడయాడిన నేల పుట్టపర్తి పుణ్యక్షేత్రంలో తెలంగాణ యువత యావత్తు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య దర్శనం చేసుకోవాలనే ఉద్దేశంతో పరమ పావనమైన శ్రీరామ నవమి పర్వదిన సమయాన శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5,6,7, తేదీలలో పవిత్ర పుట్టపర్తి యాత్ర' చేస్తున్నామని సత్యసాయి సేవా సంస్థల భూపాలపల్లి జిల్లా యువజన సమన్వయకర్త గరవితేజ తెలిపారు.ఈ సందర్భంగా పుట్టపర్తి యాత్రకు సంబంధించిన పోస్టర్ ను టేకుమట్ల హనుమాన్ ఆలయంలో ఆవిష్కరించారు. పర్తియాత్రలో పాల్గొనాలనుకునే యువతీ యువకులు 8688228194,9948863967 నంబర్లకు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్, సమితి యూత్ కో ఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, రాజేశ్వర రావు, ప్రశాంత్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను నిరోధించడంలో విద్యార్థుల పాత్ర కీలకం

## ఇంటర్ పరీక్షల్లో మంచి విజయాలను సాధించాలి

## ములుగు డిఎస్పి పి రవీందర్




ములుగు సూర్యప్రతినిధి మార్చి 4 మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల అరికట్టడంలో విద్యార్థుల పాత్ర కీలకమని ములుగు డిఎస్పి రవీందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మాదకద్రవ్యాల నిరోధకత గురించి ములుగు ఎస్పి శబరిష్ ఆదేశాల మేరకు డిఎస్పి రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ అండ్ కాలేజీ ఇంచెర్ల నందు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, అదేవిధంగా తోటి విద్యార్థులు ఎవరైనా మారకద్రవ్యాలకు అలవాటు పడినట్లయితే వారి సమాచారాన్ని పోలీసులకు గాని లేదా స్కూల్ నందు ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీకి గాని, ప్రిన్సిపాల్ కి గాని తెలియజేయాలని అదేవిధంగా తెలియజేసినట్లయితే వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి జీవితం మళ్ళీ మళ్ళీ రాదని జీవితంలో మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడినట్లయితే మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుతారని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా రాబోయే ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని కళాశాల యాజమాన్యం డిఎస్పి చేతుల మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ పిల్లలకు డ్రగ్స్ వల్ల ఆరోగ్యం క్షీణించే విధానం వివరించి వారు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. అంతరం ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ములుగు డిఎస్పి రవీందర్, ములుగు హాస్పిటల్ సూపరింటెండెంట్ జగదీష్ చేతులమీదుగా అందించించి నేటి నుండి జరిగే ఇంటర్ పరీక్షలు మంచిగా రాయవాల్సిందిగా సూచించారు. ములుగు సిఐ వి శంకర్, ములుగు ఎస్సు సిహెచ్ వెంకటేశ్వరరావు, సిడిపిఓ ఓంకార్, కళాశాల ప్రిన్సిపాల్ జాన్సి, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.








## స్టేట్ లెవెల్ కరాటే పోటీలలో

## చల్వాయి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### 9 మెడల్స్ కైవసం

### విద్యార్థుల ప్రతిభకు అభినందనలు

గోవిందరావుపేట, మార్చి 4 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం కళ్యాణ మండపంలో నిర్వహించిన ఏడవ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ లో గోవిందరావుపేట మండలం చల్వాయి మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 9 మెడల్ సాధించి కరాటే లో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ ద్వారా కరాటే మాస్టర్ మొగిలి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు ఈ మెడల్ సాధించారు. వీరిలో బి.శ్రీవల్లిక, యు.సహస్ర, పి.సహన్య, బి.లక్ష్మి ప్రసన్న గోల్ మెడల్ సాధించగా, పి. వర్షిని, జి.మనీష్, పి. సంజన సిల్వర్ మెడల్స్ సాధించారు. అంతేకాక పి.సారా లక్ష్మి, కే. అవంతిక బ్రౌన్జ్ మెడల్స్ అందుకున్నారు. మేడారంలో నిర్వహించిన స్టేట్ లెవెల్ చౌకత్ ఆన్ కరాటే ఛాంపియన్షిప్ 2025లో ప్రతిభ కనబరిచి మెడల్ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

# ఇసుక లారీల దుమ్ముతో స్థానికులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

## వాటర్ చల్లాలని డిమాండ్

కాళేశ్వరం మార్చి 4 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం లో ఇసుక లారీలతో ఇబ్బంది పడుతూ ఉన్నామని వాహనదారులు ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు .పూసుకుపల్లి, ఇప్పల బోర్ ఇసుక క్వారీలకు ప్రతి రోజు దాదాపు వందల లారీల ఇసుక రవాణా కారణంగా దుమ్ము , ధూళితో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని వాటర్ ట్యాంకుల ద్వారా ఎప్పటికప్పుడు వాటర్ పట్టాలని కాలనీవాసులు పేర్కొంటున్నారు. దీనికి తోడుగా రోడ్డుపైనే పార్కింగ్ చేసి నిలిపివేయడంతో





ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.దీనిలో భాగంగా కాళేశ్వరం నుండి పలుగుల,మద్దులపల్లి పూసుకుపల్లి తదితర గ్రామాలకు స్థానికంగా రాకపోకల వాహనదారులతో పాటు దేవస్థానం కు వచ్చే ప్రయాణికులకు, పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు లారీలతో ప్రమాదం పొంచి ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి లారీలను రోడ్డుపై నిలుపకుండా వాటర్ ట్యాంకీల ద్వారా నీళ్లు చల్లిపించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకం గా లేదు



**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**రెవెన్యూ వసూళ్ల పురోగతి పై సమీక్షా సమావేశం**

**ఆర్ఐ వారిగా పన్ను వసూళ్ల ను అడిగి తెలుసుకున్న కమిషనర్**

**లక్ష్యాన్ని సాధించని రెవెన్యూ సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ**

వరంగల్ టౌన్ ,మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య; పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకం గా లేదని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్ల పురోగతి పై రెవెన్యూ అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఐ ల వారిగా ఇప్పటివరకు వసూళ్లు చేసిన సంబంధిత సమాచారాన్ని అడిగి తెలుసుకొని వసూళ్ల తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరం ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరికాదని, నిర్లక్ష్యాన్ని విడి అంకితభావంతో పన్నులు సేకరించి లక్ష్యాలను సాధించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరి కాదన్నా కమిషనర్ ఇప్పటివరకు తక్కువ శాతం పన్ను వసూలు జరిపిన బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు ,ఆర్ ఐ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. పన్ను వసూళ్ల శాతం లో పురోగతి లేకుంటే కఠిన చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ,డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి ,రాజేశ్వర్ ,ఆర్ ఓ లు యూసూఫొద్దిన్, షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంబోత్సవం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వేలేరు, మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య : వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జమదాగ్ని శ్రీ కంఠమేశ్వర స్వామి - సూరమాంబ దేవి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవలలో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు, గ్రామ నాయకులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లీ దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# ఇందిరా మహిళ శక్తి యూనిట్లను వేగవంతంగా ఏర్పాటు చేయండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**ఇందిర మహిళా శక్తి యూనిట్ ల ఏర్పాటు పురోగతి పై సమీక్ష**

వరంగల్ టౌన్ ,మార్చి 04, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరా మహిళ శక్తి యూనిట్లను వేగవంతం గా ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే కమ్యూనిటీ ఆర్గనైజర్లను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ల తో ఇందిరా మహిళ శక్తి యూనిట్ల ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి గ్రూప్ యూనిట్ లు వ్యక్తిగత యూనిట్ ల ఏర్పాటు కు సంబంధించి ప్రతి సి ఓ 7 గ్రూప్ యూనిట్ లను 20 వ్యక్తిగత యూనిట్ లను ఏర్పాటు చేయడం తో పాటు గ్రూప్ యూనిట్ ల ఏర్పాటు కు రూ.20 లక్షల రుణం వ్యక్తిగత యూనిట్ లకు రూ. 5 నుండి 7 లక్షల వరకు రుణం అందజేసేలా సి ఓ లు చొరవ చూపాలని తెలిపారు. తదుపరి సమావేశం నిర్వహించే లోపు సి ఓ లు వారికి సూచించిన లక్ష్యాలను చేరుకోవాలని స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి సిటీ జన్ ఫీడ్ బ్యాక్ అంశం లో ఎస్ హెచ్ జి లను భాగస్వాములను చేసి పెద్ద మొత్తం లో పాల్గొని అభిప్రాయాలను నమోదు చేసేలా చూడాలని కమిషనర్ సి ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ ,టి ఎం సి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సకినాల రమేష్ ,శ్రీలత, రజిత తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలపై విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకోవాలి

**చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం**

**చైల్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ పై అవగాహన సదస్సు**




గణపురం రూరల్ మార్చి 04 మేజర్ న్యూస్ సూర్య: బాల్య వివాహాలపై విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకోవాలని చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం అన్నారు. మంగళవారం గణపురం మోడల్ పాఠశాలలో చైల్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఇన్చార్జి సాయిరాం ఆధ్వర్యంలో బాల బాలికల సహాయార్థం ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం హాజరై, మాట్లాడుతూ విద్యకు దూరమై, బాల కార్మికులుగా ఉన్న, బాల్యవివాహాలు జరిగిన, బాధిత బాల బాలికలు ఉంటే 1098 /112 నంబర్ ను సంప్రదించాలని 24 గంటలు జిల్లా కేంద్రంలో పనిచేస్తుందని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చైల్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ కళావతి , ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో వృద్ధుడి మృతి



మరిపెడ,మార్చి 04,మేజర్ న్యూస్(సూర్య):అనారోగ్య కారణాలతో వృద్ధుడు రోడ్డుపై కుప్పకూలి మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి సాయిలు(80) పని నిమిత్తం బంగ్లాకు వచ్చాడు.ఈ క్రమంలోనే మరిపెడలోని సుబ్లేడు ఆటో స్టాండ్ వద్ద ఓ షాపు వద్ద అనారోగ్య కారణాలతో పడిపోయాడు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




మరిపెడ,మార్చి 04,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులు ఉపాధ్యయ వృత్తి గురించి తెలుసుకోవాలని, ఉపాధ్యాయుడు అంటే సమాజంలో అందరితో గౌరవించబడే వృత్తి అని వీరారం పాఠశాల హెచ్ఎం లక్ష్మి నిర్మల అన్నారు. మంగళవారం మరిపెడ మండలం వీరారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాద్యాయులు గా వ్యవహరించి పాఠాలు బోధించారు.డీఈఓ గా బానోతు హారిక,ఎంఈవోగా అజ్మీరా కార్తిక్,హెచ్ఎంగా చిదుముల సంధ్య వ్యవరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం లక్ష్మీ నిర్మల మాట్లాడుతూ పిల్లలందరూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారని అలాగే విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి గురించి తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఆర్ మధు, ఎం.రవి,పి.జానకి,వి.వెంకట్, పి.అనిల్ కుమార్,యూ వెంకట్,మధు బాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రాణం తీసిన చేపల వేట
### - పీఎస్ గూడెం వద్ద ఘటన



మరిపెడ,మార్చి 04,మేజర్ న్యూస్(సూర్య):చేపల వేట నిండు ప్రాణం బలిగొంది.. వేసవిలో సరదాగా వాగులో చేపలు పట్టేందుకు వెళ్లిన యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెం వద్ద ఆకేరు వాగులో మంగళవారం జరిగింది.ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం పురుషోత్తమయా గూడెం గ్రామానికి చెందిన జర్పుల కోట అరుణ దంపతులకు ఇద్దరు సందీప్,శశి కుమారులు.దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తుండగా కుమారులు చదువుకుంటున్నారు. కాగా చిన్న కుమారుడు ఇటీవల ఇంటర్ విద్య పూర్తి చేసి ఇంటివద్దే ఉంటున్నాడు.ఈ క్రమంలో జర్పుల కోట చిన్న కుమారుడు శశి(20) వారి బంధువులతో కలిసి పురుషోత్తమయ గూడెం సమీపంలోని ఆకేరు వాగులో చేపలు పట్టేందుకు వెళ్లారు. కరెంటు తీగతో చేపలు పట్టేందుకు ప్రయత్నించగా అది విఫలమై విద్యుదాఘాతనికి గురై శశి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



### - మిడ్ డే మిల్స్ మెనూ ఆరా

మరిపెడ,మార్చి 04,మేజర్ న్యూస్(సూర్య):ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తొర్రుర్ ఆర్డీవో గణేష్ సూచించారు.మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను చిన్నగూడూరు తహసీల్దార్ మహబూబ్ అలీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.తొలుత మరిపెడ జూనియర్ కళాశాల,టీఎస్ మోడల్ స్కూల్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్నం మెస్ సంబంధించి వంటశాలను, మెనూను పరిశీలించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు.ఆయన వెంట మరిపెడ ఆర్ఐ శరత్ కుమార్ ఉన్నారు.

## ఘనంగా లైన్మెన్ దివాస్ దినోత్సవం

ఇనుగుర్తి, మార్చి 04, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా విద్యుత్ శాఖ డిఈ విజయ్ ఆదేశాల మేరకు ఇనుగుర్తి విద్యుత్ శాఖ ఏఈ రాజు ఆధ్వర్యంలో మంగళవారం లైన్మెన్ దివాస్ ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఏఈ రాజు ఇనుగుర్తి సెక్షన్ పరిధిలో పనిచేస్తున్న లైన్మెన్లు మలిశెట్టి యశ్వంత్ మరియు ఆవుల శ్రీనివాస్ లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఏలాంటి విద్యుత్ పరమైన అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా రాత్రి పగలు తేడా లేకుండా శ్రమిస్తూ ప్రజలకు విద్యుత్ ని అందిస్తున్నందుకు వారిని శాలువాతో సత్కరించి మిఠాయిలను తినిపించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి లైన్మెన్ దివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,నిర్లక్ష్యంగా పని చేయెుద్దని విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ బోడ శ్రీను,



అసిస్టెంట్ లైన్మెన్లు అంబేద్కర్,వేణు, నవీన్, కట్టర్స్ జామ్లు,శంకర్,శ్రీను,ఆర్టిజన్ జగన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లపుడు కృషి చేస్తుంది



### - జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్
### -జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ సిబ్బంది తో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి4,మేజర్ న్యూస్ (సూర్య ):పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లపుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బంది తో (దర్బార్ ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం ,యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు.విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను



పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.వేసవి తాపానికి సిబ్బంది గురవ్వకుండా బారక్స్ లో ఎయిర్ కూలర్స్, నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తాం అన్నారు. చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు పేరు తీసుకుని రావాలన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్. డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఆర్.ఐలు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీపాల్ రెడ్డి గెలుపు పిఆర్టీయూ కు మలుపు





మరిపెడ,మార్చి 04,మేజర్ న్యూస్(సూర్య):నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు పిఆర్టీయూ సంఘానికి మలుపు లాంటిదని అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత నెల రోజులుగా శ్రీపాల్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పిఆర్టీయూ సంఘ రాష్ట్ర,జిల్లా,మండల బాధ్యులకు,మండల కార్యవర్గ సభ్యులకు, సంఘానికి పట్టుకొమ్మలైన ప్రాథమిక సభ్యులందరికీ మరియు ఈ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లందరికి కూడా పేరుపేరున పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నమని అన్నారు.రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న అపరిష్కృత సమస్యలు పరిష్కరించే విధంగా పిఆర్టీయూ సంఘం చొరవ తీసుకుంటుందని అన్నారు.

## కస్తూర్బా విద్యార్థినులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్



గూడూరు మార్చి 4 మేజర్ న్యూస్, (సూర్య): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. విద్యాలయం ప్రిన్సిపాల్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులకు, విద్యాలయానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో 68మంది విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ నిరంతరం తమ విద్యాలయం అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు. విద్యార్థులు శ్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు పరామర్శ



పెద్దవంగర మార్చి 04 (సూర్యన్యూస్)మండలంలోని పోచంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు మదన్మోహన్ రెడ్డి మాతృమూర్తి నిర్మలాదేవి ఇటీవల మరణించగా మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి నిర్మలాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మండల ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డి, డైరెక్టర్లు ముత్యాల పూర్ణచందర్, గోపాల్ నాయక్, నాయకులు ఓరుగంటి సతీష్, బానోత్ వెంకన్న, దాసరి శ్రీనివాస్, బానోత్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన,ఉత్తమ మైన సేవలు అందించాలి





### -సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె.నరేష్.

కొత్త గూడ,మార్చి 04, (మేజర్ న్యూస్( సూర్య):రైతులకుమెరుగైన,ఉత్తమమైన సేవలు అందించడ భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమం విద్యుత్ అధికారుల పొలం బాట అని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె .నరేష్ తెలిపారు. మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలోసూపెరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 185 పొలంబాట కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇందులో 1565 వంగిన స్థంబాలు, 2522 లూజ్ లైన్లు , 2685 మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని , రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి చైతన్యం కలిపిస్తున్నారని తెలిపారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లో స్వంతంగా విద్యుత్ పనులు చేయకూడదని కోరుతున్నామన్నారు . ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న123 ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామన్నారు . ప్రమాద భరితంగా ఉన్న డబల్ ఫీడింగ్ , లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను తనిఖీలు చేపట్టి వాటిని సరిచేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు 121 డబల్ ఫీడింగ్ ,110 లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను మార్చామని తెలిపారు . హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు . తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు. రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని కోరుతున్నామన్నారు. ఎల్లప్పుడూ రైతులకు అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా విద్యుత్ లైన్మెన్‌ల దినోత్సవం

### విద్యుత్ శాఖ సిబ్బందికి ఘనంగా సన్మానం

### మెమొంటో, టూల్ కిట్లను అందించిన డిఈ మధుసూదన్

పెద్దవంగర, మార్చి 4, (సూర్య న్యూస్)మండలంలో విద్యుత్ లైన్మెన్ ల దినోత్సవాన్ని విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి సబ్ స్టేషన్ నందు మండలంలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అధికారులకు మార్చి 4 లైన్మెన్ ల దినోత్సవం సందర్భంగా ఎన్పీడీసీఎల్ సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు డి మధుసూదన్ సూచనతో విద్యుత్ శాఖలో పని చేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్, అసిస్టెంట్ లైన్మెన్, మరియు పార్టీసన్స్ లకు మెమొంటోలతో డి మధుసూదన్ ఘనంగా సన్మానించారు. విద్యుత్ అధికారులు ప్రమాదాల బారిన పడకుండా (సేఫ్టీ కిట్) టూల్ కిట్ లను కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడీఈ చలపతిరావు, ఏఈ రమేష్



బాబు, సబ్ ఇంజనీర్ నిహాల్, లైన్ ఇన్స్పెక్టర్ మనోహర్ , ఏఎల్ఎంలు రవికుమార్, వీరన్న, పవన్ కళ్యాణ్ ఆర్టిసన్ కొమురయ్య, కట్టర్లు హరీష్, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# డిజే లు సౌండ్ పెట్టరాదు -ధర్మసాగర్ సిఐ ప్రవీణ్

ధర్మసాగర్ మార్చి 4 ( మేజర్ న్యూస్) ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి ఇతర పోటీ పరీక్షలు వివాహ ది వేడుకల్లో డీజెలు సౌండ్ పెట్టరాదని ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్ కోరారు. అర్ధరాత్రి వరకు డీజే లు అధిక స్థాయిలో సౌండ్ పెడుతున్నట్టు పలువురు అంటున్నారని పోలీసుల దృష్టిలో ఎవరైనా సమానమే అని విద్యార్థుల భవిష్యత్తు కోసం అందరం కట్టుబడి ఉండాల్సిందిగా ఆయన కోరారు. డీజే ల యజమానులపై, డిజె సాంగ్స్ మాట్లాడుకున్న వారిపై ఇరువురుపై కేసులు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు చదువుకోడానికే అవకాశ కల్పించాలని నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయని పరీక్షల దృశ్య డీజే సౌండ్స్ పెట్టకుండా ఉండాల ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయనకోరారు.ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా నేటి నుండి ర్యాలీలు సభలు సమావేశాలు ధర్నాలు నిర్వహించబడని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్జా ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే సెంటర్ల వద్ద



గుంపులుగా ఉండరాదని 500 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎన్ ఎస్ చట్టం అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. పరీక్షలు జరిగే సమయాల్లో జిరాక్స్ సెంటర్లో సైతం మూసివేయాల్సిందిగా సిపి ఆదేశించినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

దంతాలపల్లి మార్చి04 (సూర్య న్యూస్ )దంతాలపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురవైన మహిళా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పిల్లలు రాజు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం దాట్ల గ్రామానికి చెందిన డొనికెన సుభద్ర (75) తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం సోమవారం దంతాలపల్లికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తూ బస్టాండ్ కు వచ్చే క్రమంలో వరంగల్ వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్లే ఎపి 16 టిఈ 3344 నెంబరు గల లారీ నడిపే డ్రైవర్ అయినా షేక్ మహమ్మద్ జలానా, కోయిలగూడెం, వెస్ట్ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ అతివేగంగా జాగ్రత్తగా తోలుకుంటూ వచ్చి, సుభద్ర కు టక్కరి ఇవ్వగా, ఆమెకు తలకు దెబ్బ తగలడంతో ఆమెను అజారా హాస్పిటల్ హనుమకొండకు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు,మృతురాలి కొడుకు డొనికెన నగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత
## శ్రీనివాస్ మరణం పార్టీకి తీరని లోటు
## ప్రతి కార్యకర్తకు అండగా కాంగ్రెస్ పార్టీ,
## కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్



పెద్దవంగర, మార్చి 4(సూర్య న్యూస్)మండలంలోని వడ్డే కొత్తపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తాటిపాముల శ్రీనివాస్ (54 )కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, ఓదార్చి 2500 రూపాయలతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందించారు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఉంటారని,భవిష్యత్తులో శ్రీనివాస్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకన్న, మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, మాలె మోహన్ రావు,పల్లపు శ్రీనివాస్, పోలేపాక పరమేష్,, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి,భాషబోయిన యాకయ్య, శివరాత్రి సంపత్ కుమార్,శిరంశెట్టి ఉప్పలయ్య, నియోజకవర్గ మహిళా నాయకురాలు శివరాత్రి సుగుణమ్మ,గ్రామ పార్టీ మహిళా అధ్యక్షురాలు కేశబోయిన మాధవి, చట్టు వెంకటేశం, మాలోతు శీను తదితరులు ఉన్నారు.

## మానుకోట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డిని కలిసిన ఏఐసీసీ ఆదివాసి తెలంగాణ జిల్లా వైస్ ప్రెసిడెంట్ భూక్య పద్మ







గూడూరు/ మార్చి 4 మేజర్ న్యూస్( (సూర్య ):నూతన ఏఐసీసీ ఆదివాసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన భూక్య పద్మ మంగళవారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సైతం కలిసి ఆయన సతీమణి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఉమాను సైతం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ఏఐసీసీ చైర్మన్ డాక్టర్ తేజవాత్ బెల్లయ్య నాకు అదే విధంగా ఎమ్మెల్యే మురళి నాయక్ కు జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి కి తనతో పాటు ఉన్న మహిళలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ కొరకు నిత్యం కష్టపడుతూ తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనిట్లలో టెండర్లను వెంటనే వేయించి సకాలంలో తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి.









### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

గూడూరు మార్చి 4 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనిట్లలో తక్షణమే తునికాకు టెండర్లను వేసీ తక్షణమే ప్రూవెనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జి లింగన్న అధ్యక్షతన సదస్సు, గూడూరు సెంటర్లో భారీ ప్రదర్శన, నిర్వహించారు అనంతరం స్థానిక ఎఫ్ ఆర్ వో సురేష్ కు డిమాండ్లతో కూడిన%అ%మెమోరండం అఖిల భారత రైతుకూలీ సంఘం గూడూరు మండల కార్యవర్గం ఆధ్వర్యంలో అందజేశారు ఈ సందర్భంగా గౌని ఐలయ్య. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 20 .25 సంవత్సరంకు తునికాకు టెండర్లను వేయడంలో ఆలస్యం అయినందున ఆదివాసి ప్రజలకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడినందున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే టెండర్ల వేపించి ప్రూనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసుల జీవనాధారమైన రెండవ పంట తునికి ఆకుపంటని ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగా టెండర్ల పనులు సకాలంలో ప్రారంభించకపోవడంతో ఆదివాసులు నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తుని ఆకు కట్టకు రూ 6 రూపాయల చొప్పున చెల్లించాలి తునికాకు కళ్ళ మీద జరిగే అన్ని రకాల పనులు కూలి రేట్లు ఉల్టా పల్టా రేట్లు పాత రేట్ల మీద 30% అదనంగా పెంచి ఇవ్వాలి కళ్ళేదారులు గిర్ధవార్ల జీతాలు లోడింగ్ అన్లోడింగ్ వంటి అన్ని రకాల పనులకుపాత రేట్లపై అదనంగా 30% ధరలను పెంచివ్వాలి తునికి ఆకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలి తునికాకు ఆకు సేకరణ సందర్భంగా తగిన నష్టపరిహారం చెల్లించాలి ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షలు దెబ్బలు తగిలిన వారికి రెండు లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి పెండింగ్ లో ఉన్న బోనసులు వెంటనే చెల్లించాల నీ వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో నందగిరి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, గుజ్జ దేవేందర్ అఖిల భారత రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని ప్రసంగించారు. ఈ యొక్క కార్యక్రమంలో కొట్టెం అచ్చన్న,వజ్జన్న, వర్రే వెంకన్న,నీలా రజిత,కొట్టెం సమ్మయ్య, కాడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్న, జోగ వీరస్వామి, పాపయ్య, టేకుమట్ల సమ్మయ్య పాల్గొన్నారు.

# అత్యంత వైభవోపేతంగా కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి కళ్యాణ మహోత్సవం







### కన్నుల పండుగగా బోనాల సమర్పణ

నెల్లికుదురు మార్చి 4 మేజర్ న్యూస్(సూర్య) అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగాశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబదేవిల కళ్యాణ మహోత్సవంజరిగిందనిమాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్ అన్నారు.సోమవారంరాత్రి మండలంలోని రామానుజపురం గ్రామంలోమెరుగు వెంకటయ్యకొమురమ్మ దంపతులపెద్ద కుమారుడు మెరుగుమల్లయ్య ఉమాదేవి దంపతులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగాశ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయాన్నినిర్మించి స్వామివారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామాజీ ఎమ్మెల్యేబానోతు శంకర్ నాయక్ పాల్గొని కంఠమహేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అనిల్ గౌడ్ మాట్లాడుతూగౌడ కుల సభ్యులందరికీ అవసరమైన ఆలయాన్నితల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా నిర్మించడం అనేదిగొప్ప విషయమని వారి తల్లిదండ్రులపేరుచిరస్మరణీయంగామిగిలిపోతుందనికొనియాడారు.ఈ పండుగలో మొదటి రోజు దేవుడిని ప్రతిష్టాపన చేసి,రెండవ రోజు జల బిందెలతో అభిషేకాలు నిర్వహించి,మూడవరోజు స్వామివారికి బోనాలు సమర్పించి స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ పండుగలో కులస్తులే కాకుండా గ్రామస్తులు కూడాఎంత ఉత్సాహంగా పాల్గొన్నారనిఅన్నారు.స్వామివారి కృప ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఎర్రబెల్లి గూడెం మాజీ సర్పంచ్ బొమ్మెర అశోక్ గౌడ్,సారు కోలగౌడ్ కరుణాకర్,అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ,ఉపాధ్యక్షులు పెద్ద సోమయ్య,కార్యదర్శి శీలం సత్యనారాయణ,శీలం సాయిలు,మధు,హరి ప్రసాద్,శీలం ప్రవీణ్,సుధాకర్, గ్రామస్తులు గడ్డల రాము,బొమ్మెర అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడికి ఘన నివాళి





ఇనుగుర్తి, మార్చి 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కాలేరు నరహరి (74) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మంగళవారం మృతుడి స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరహరి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం,మార్చి 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు డీఈఓ గా గుండ్ల కళ్యాణ్, ప్రధానోపాధ్యాయులుగా గుగులోత్ అఖిల్ వ్యవహరించగా కార్య క్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు, విధ్యార్థులు పాల్గోన్నారు.

# జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**-144 సెక్షన్ అమలు**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 4,మేజర్ న్యూస్ (సూర్య ):ఈ నెల 05 వ తేది నుండి 22 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలలో 6995 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు.




అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# ఇంటర్ డిస్ట్రిక్ ఆర్చరీ ఛాంపియన్ పోటీల్లో ములుగు జిల్లాకు గోల్డ్ మెడల్స్..



**-%గుమ్మడెల్లి రిత్విక్ కు అభినందనల వెల్లువ**

ములుగు రూరల్ , మార్చ్ 4 ( మేజర్ న్యూస్ సూర్య) : ఇంటర్ డిస్ట్రిక్ ఆర్చరీ ఛాంపియన్ 2025 పోటీలలో ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన గుమ్మడెల్లి రిత్విక్ రెండు బంగారు పథకాలను సాధించాడు. సంగారెడ్డి జిల్లా కొల్లాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో అండర్ 13, అండర్ 15 విభాగాలలో మొదటి స్థానంలో నిలిచిన రిత్విక్ గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ డాక్టర్ పల్లెల రవిశంకర్ తెలిపారు. వివిధ జిల్లాల నుంచి 150మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా రిత్విక్ ఆర్చరీ చాంపియన్షిప్ గెలుపొందినట్లు వెల్లడించాడు. ఈనెల 20 నుంచి 29 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రిత్విక్ ఎనిమిదవ తరగతి చదువుతుండగా ఆర్చరీ క్రీడలో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎంపికైన రిత్విక్ ను కోచ్ రిశంకర్ , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఇనుగుర్తి, మార్చి 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తామే స్వయంగా ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలను భోదించారు. తరగతి గదిలో విద్యార్థులను నిశ్శబ్దంగా ఉంచి పాఠాలు భోదించడం ఎంత కష్టమో తాము ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించినప్పుడు అర్థమైందని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిగా తమ్మడపల్లి అక్షిత్, ప్రధానోపాధ్యాయుడిగా సాయి గణేష్,ఉపాధ్యాయులుగా బొల్లు సాత్విక్, బరిగాల చరణ్,తమ్మడపల్లి నిశాంత్,ఆవుల రాకేష్,బొల్లు శ్రీనిధి,అక్షిత,ఆవుల అక్షర,రితిక ప్రియా,గ్రామ సర్పంచ్ గా రాకేష్,స్కూల్ చైర్మన్ గా రక్షితలు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఇనుగుర్తి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న,వెంకటేశ్వరాచారీ,రేవతి, సారంగ పాణి, వైదుర్యం యాకన్నాలు పాల్గొన్నారు.

# జెన్కోలో ఉద్యోగం పొందిన అసిస్టెంట్ ఇంజనీర్ గా జ్యోతి హరీష్ కి సన్మానం



పాలకుర్తి మార్చ్ 04 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని ఇటీవల జెన్కోలో అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగం పొందిన జ్యోతి హరీష్ వారి తల్లిదండ్రులకు చుక్క రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో మరియు గ్రామ పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బెల్లి దేవేందర్ , చెరుపల్లి విజయకుమార్ ,పులి అయిలోని , లొంక ఐలయ్య , లోంక చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వారసుడు మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రంను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రాంతిధళ్ వ్యవస్థాపకులు సంగం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్




పాలకుర్తి మార్చ్ 04 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం పాలకుర్తి గడ్డమీద పుట్టిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆ విషయాన్ని తెలుసుకొని మంగళవారం తెలంగాణ రాష్ట్ర క్రాంతి సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పృథ్వీరాజ్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వారసుడు చిట్యాల రామచంద్రం కు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని డిమాండ్ చేశారు,
అలాగే చిట్యాల ఐలమ్మ ముని మనవరాలు చిట్యాల శ్వేతకు మహిళ కమిషన్ మెంబర్ గా నియమిస్తున్నట్లు తెలిపి ఇప్పటివరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం చాలా బాధాకరమని చిట్యాల శ్వేతకు కచ్చితంగా మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించి సీఎం రేవంత్ రెడ్డి మాటలు నిలుపుకోవాలని తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..!
## సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా



భీమదేవరపల్లి, మార్చి 04(మేజర్ న్యూస్ సూర్య): ఇంటర్మీడియట్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మండలంలో ఏ కె వి ఆర్ కళాశాల, ముల్కనూర్ మోడల్ స్కూల్ రెండు కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులకు పరీక్షలు నేటి నుంచి ప్రారంభమై 25 తో ముగియనున్నాయి. నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నేపథ్యంలో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. మండల వ్యాప్తంగా రెండు కేంద్రాల్లో రోజు సుమారు 400 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మండలంలోని పీవీ రంగారావు బాలికల విద్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఎస్ ఆర్ టి కాలేజీ విద్యార్థులు ఏ కె వి ఆర్ కాలేజ్ పరీక్ష కేంద్రంలో, ముల్కనూర్ మోడల్ స్కూల్, ఏకెవిఆర్ కాలేజ్ విద్యార్థులు మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయనున్నారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగానే ఆయా సెంటర్లకు చేరుకోవాలని అధికారులు తెలిపారు. కాగా పరీక్షల నిర్వహణపై మంగళవారం ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్స్ రెహమాన్, ప్రభాకర్, ఇన్విజిలేటర్లకు సమావేశాలు నిర్వహించి, తగు సూచనలు, సలహాలు చేశారు.

# ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి...








ధర్మసాగర్ మార్చి 4 (మేజర్ న్యూస్)ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధర్మసాగర్ మండల విద్యాధికారి రామ్ధన్ కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా నాణ్యమైన అందించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేసి మంచి ఫలితాలు రాబట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు పోటీలను విద్యార్థుల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్, ఉపాధ్యాయులు కవిత, సురేష్ ,పద్మజ ,రాజమ్మ కిరణ్మయి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి

### నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



పాలకుర్తి మార్చ్ 04 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప కేంద్రం నిర్వహణ తీరును, ఫ్యూజ్ కనెక్షన్, విద్యుత్ డిమాండ్, తదితరాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లాగ్ బుక్ ను తనిఖీ చేసి, రికార్డుల్లో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, అలాగే ఆన్లైన్ లో కూడా పొందుపరచాలన్నారు. అదే విధంగా విద్యుత్ ప్రజావాణి గురించి ఆరా తీశారు. విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ట్రిప్ అయితే వెంటనే స్పందించాలని, వేసవి కాలంలో ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, విద్యుత్ కొరత రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో విద్యుత్ అధికారులు వివరిస్తూ.. నియోజకవర్గ పరిధిలో 10 సబ్ స్టేషన్ లు ఉన్నాయని, సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ రాకేష్, ఆపరేటర్ నయీం, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేకే కొంతమంది నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు.



### ఎంపీడీవో కు వినతి పత్రం అందించిన మాజీ సర్పంచ్ బాదావత్ సరోజ కిషన్ నాయక్.

నర్సింహుల పేట మార్చి 4 సూర్య మేజర్ న్యూస్. రాజకీయంగా ఎదుర్కోలేకే కొంతమంది నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు ఎంపీడీవో కిన్నర యాకయ్యకు వినతి పత్రం అందించిన గోల్యాబ్డా తండ మాజీ సర్పంచ్ బాదావత్ సరోజ కిషన్ నాయక్. మండలంలోని గోల్యాబ్డాతండ గ్రామపంచాయతీ భవనానికి ధన్సింగ్ తండలో సర్వేనెంబర్ 263 బై అ బై 4లో 20 గుంటల భూమిని వార్డు సభ్యుల తీర్మానం మేరకు ధన్సింగ్ తండవాసులు 25 లక్షల విలువ గల భూమిని విరాళంగా అందించడం జరిగింది. ఇట్టి భూమిలో గ్రామపంచాయతీ భవనాన్ని జనవరి 31, 2024లో అప్పటి ఎంపీపీ టేకుల సుశీల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. భవన నిర్మాణం కాకముందు ఎంఈఓ అనుమతితో పాఠశాలలోని ఒక గదిని గ్రామపంచాయతీకి వాడుకోవడం జరిగింది. పాఠశాల పక్కనే బాదావత్ రమేష్ కు చెందిన సర్వేనెంబర్ 277బై 1బై 2లో 25 గుంటల భూమిలో కంపోస్ట్ యాడ్, స్మశాన వాటిక, నర్సరీ నిర్మించడం జరిగిందని అట్టి భూమికి బొడ్కా తండ పెద్దమనుషులు కొందరు నాపై ఒత్తిడి చేసి 1,50,000 రూపాయలు తీసుకున్నారని మాజీ సర్పంచ్ సరోజ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా నాపై ఎదుర్కోలేకనే తప్పుగా ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ సోములు, బానోత్ తరుణ్, బానోత్ కీమా, బాదావత్ కిషన్ నాయక్, బాదావత్ వెంకన్న, బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నిర్లక్ష్యమే రైతులకు శాపం





**కాలువలకు గేట్లు ఏర్పాటు**
**చేస్తే సాగునీటి సమస్య తలెత్తేది కాదు**
**రైతుల కోసం మాజీమంత్రి ముసలి కన్నీరు కార్చడం**
**దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది**
**ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా బిఆర్ఎస్**
**పదేళ్ల పాలనకు పరాకాష్ట సాగునీటి కోసం రైతులు**
**ఆందోళన చెందరాదు**
**రైతులను ఆదుకునేందుకు**
**పంటలకు సాగునీరు అందిస్తాం**
**దేవాదుల కాలువను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ**
**నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి**

పాలకుర్తి మార్చ్ 04 మేజర్ న్యూస్ (సూర్య)మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్లక్ష్యమే పాలకుర్తి నియోజకవర్గ రైతాంగానికి శాపంగా మారిందని పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్పూర్ మండలం బోయిని గూడెం వద్ద దేవాదుల 4 ఎల్ కెనాల్ ను పరిశీలించి నేటి సమస్యపై పాలకుర్తి, స్టేషన్గన్పూర్ మండలాల రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని ఈరవెన్ను గ్రామ శివారులో గల దేవాదుల కాలువలో నీటిని పరిశీలించి పూలు చల్లారు. అనంతరం సాగునీటితో సస్యశ్యామలంగా ఉన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా బోయిన గూడెం వద్ద కాలువలకు గేట్లు ఏర్పాటు చేయలేదని తెలిపారు. గేట్లు ఏర్పాటు చేస్తే రైతాంగానికి సాగునీటి సమస్య తలెత్తేది కాదని వివరించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. రైతాంగానికి సాగునీరు అందించి పంటలను కాపాడాలని అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. రైతులు సాగుచేసిన పంటలను కాపాడడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. రైతులు అధైర్య పడరాదని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం రైతాంగానికి సాగునీరు అందించి ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని పలుమార్లు మంత్రులను కలిసి కోరామని తెలిపారు. పదేళ్ల మాజీ మంత్రి దయాకర్ రావు పాలన మాకు భారంగా మారిందని అన్నారు. కాలువలను పట్టించుకునే పాపాన పోలేదని, మా స్వంత ఖర్చుతో కాలువలకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి, పూడికను తీయించి మరమ్మతులు చేశామని తెలిపారు. బోయినిగూడెం నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు కాలువను మరమ్మతువులు చేయించి రైతులకు బాసటగా నిలిచామని తెలిపారు. పదేళ్లుగా రైతుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసిన మాజీ మంత్రి దయాకర్ రావు రైతుల పట్ల ముసలి కన్నీరు కార్చడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన రైతులను విస్మరించింది తప్ప సహాయం చేసింది లేదని విమర్శించారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా బిఆర్ఎస్ పాలన కొనసాగిందని తెలిపారు. పదేండ్ల కాలంలో సాగునీటి సమస్య లేకుండా చేస్తే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు వచ్చేవారు కారని తెలిపారు. చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు, రైతులను క్షమాపణలు కోరేందుకు ముసలి కన్నీళ్లు కారుస్తూ రైతుల వద్దకు ప్రదక్షణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, గడ్డం యాక సోమయ్య, వెంగళరావు, లావుడియా భాస్కర్, లోనే శ్రీనివాస్, మారుజోడు సంతోష్, కసిరబోయిన కృష్ణమూర్తి,గోనె మహేందర్ రెడ్డి, మాదాసు హరీష్ గౌడ్, ఏనుగు అంజిరెడ్డి, కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్, పశులాది వెంకటేష్, పసులాది యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా శ్రీ పాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల విజయం-అచ్చ సుదర్శన్

నడి కూడ మార్చి 4 మేజర్ న్యూస్ సూర్య:వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడం ఉపాధ్యాయుల విజయమని నడికూడ మండల శాఖ పి ఆర్ టి యు అధ్యక్షులు అచ్చ సుదర్శన్ అన్నారు. ఇది పూర్తిగా ఉపాధ్యాయుల విజయమని,ఎవరెన్ని కుట్రలు చేసినా టీచర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయాలనీ చూసిన అంతిమంగా ఉపాధ్యాయులు విజయం సాధించారని అన్నారు. ఈ విజయం లో పాలుపంచుకున్న ప్రతి ఉపాధ్యాయునికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నడికుడ మండల కేంద్రంలో అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలలో భాగంగా ఉపాధ్యాయులకు స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖదికారి హనుమంతు రావు, నడికుడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మోడెం రాజేందర్ బాబు, నన్నే సాబ్, బూరుగు శంకర్,ప్రేమానందం,బాలాజీ, దొంతుల శ్రీనివాస్,శివచేతన్,శ్రావణ్ కుమార్,రాజు నాయక్,కృపమ్మ,




సుమలత,జయ,శివకుమార్,రవీందర్, క్రిష్ణమ్ రాజు సింగ్,రామయ్య, సదానందం, సుభాని తదితరు లు పాల్గొన్నారు.

## దంతాలపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు

**- చోద్యం చూస్తున్న అధికారులు**

దంతాలపల్లి మార్చి 4 (సూర్య న్యూస్) గ్రామ పరిధిలోనీ దంతాలపల్లి-సూర్యాపేట ,ప్రధాన రహదారి వెంబడి,బాలవికాసా కార్యాలయముకు వెల్లె పాదాచారులు నడిచే దారులను కూడా ఆక్రమించుకొని నిబంధనలను తుంగలో తొక్కుతూ,నూతన భవన నిర్మాణాలను నిర్మిస్తున్న కూడా,గ్రామ పంచాయితీ అధికారులు,మండల అధికారులు ,చోద్యం చూస్తూ నిమ్మకు నీరు ఎత్తకుండా ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉంటున్నారు ,కావున వారు తక్షణమే ఇట్టి అక్రమ నిర్మాణలపై చర్య తీసుకుని గ్రామ వ్యవస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరుతూ ,దంతాలపల్లి మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు సోమార్పులింగయ్య మాదిగ డిమాండ్ చేశారు, లేని పక్షణా ఆందోళన కార్యక్రమాలు చేయడుతామని అన్నారు



## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

పాలకుర్తి మార్చ్ 04 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది.మొత్తం 433 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు.కస్తూర్బా గాంధీ 121మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.సోషల్ వెల్ఫేర్ 160 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ 152 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి

## ఎస్సారెస్పీ జలాల ద్వారా మండలంలోని అన్ని చెరువులు, కుంటలు నింపాలని తహసిల్దార్ కు మండల రైతులు వినతి పత్రం అందజేత.



నర్సింహులపేట మార్చి 4 సూర్యా మేజర్ న్యూస్. మండలంలోని అన్ని గ్రామాల చెరువులు,కుంటలు ఎస్సారెస్పీ కాలువల ధ్వార నిల్లు నింపాలని మండల రైతులు తహసిల్దార్ నాగరాజును కోరారు.

అనంతరం వారు మాట్లాడుతూ వివిధ రకాల పంట పోలాలు, నీళ్లు లేక ఎండి పోతున్నయి అని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. కావున తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మారపంగు వీరన్న, కుదుర్ల నాగరాజు మరియు మంచాల శ్రీ శైలం,పలువురు రైతులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి....



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 4(మేజర్ న్యూస్ (సూర్య ) తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు 01 సెప్టెంబర్ 2004 తరువాత నియామకమైన వారందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి ,సమస్యను పరిష్కారం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్, స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం జాతీయ కమిటీ సభ్యులు మల్ రెడ్డి రాజశేఖర్ లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కోరారు. సోమవారం సాయంత్రం ఆయన నివాస గృహంలో కలుసుకొని సమస్యలను వివరించారు. దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచేందుకు, జరుగుచున్న పోరాటాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నీ ఇందిరా పార్కు 02 మార్చి 2025 న పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని యుద్ధ బేరి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడ 01 సెప్టెంబర్ 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచి ఉద్యోగుల కుటుంబాల్లో ఆత్మస్థైర్యాన్ని, నింపేందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి సమస్య పరిష్కార కోసం కృషి చేయాలని కోరారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం

### హాజరైన మండల సమన్వయ కమిటీ సభ్యులు







నడికుడ మార్చి 4 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన సాగుతున్నదని నడికుడ కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకునడికూడ మండలం రామకృష్ణాపురం,కంటత్మకూర్, ధర్మారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది, రామకృష్ణాపురం గ్రామా కమిటీ అధ్యక్షులు పెండ్లి లింగ రెడ్డి, కంటాత్మకూర్ గ్రామా కమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య, ధర్మారం గ్రామా కమిటీ అధ్యక్షులు గడలా రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మరియు మండల సమన్వయ కమిటీ సభ్యులు హాజరయ్యారు . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు.గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన ధైర్యం,ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలు పరుస్తూ ప్రజా సంక్షేమం కోసం గ్రామాలా అభివృద్ధి కి నిధులు ఖర్చు చేస్తోందన్నారు, గ్రామాలల్లో ఇప్పటి వరకు మంజూరైన నిధులు,సంక్షేమ పథకాలను వివరించారు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల ప్రధాన కార్యదర్శి డా మలహాల్ రావు,మాజీ జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనా దేవి,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి,గోల్కొండ సాధనందం,పెద్ద బోయిన రవీందర్ యాదవ్,పర్నెం తిరుపతి రెడ్డి,బొల్లె బిక్షపతి,పాడి వివేక్ రెడ్డి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గుట్కా విక్రయాలను సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు



దామెర సూర్య:(మేజర్ న్యూస్) మండలంలోని ఊరుగొండ గ్రామంలో గుట్కా మరియు టొబాకో విక్రయాలను తదితర కంపెనీలకు సంబంధించిన వాటిని గోప్యంగా అమ్మకాలు జరుగుతుండడంతో నమ్మదగ్గ సమాచారం మేరకు గంప శ్రీకాంత్ తండ్రి కృష్ణమూర్తి కిరాణం దుకాణంలో తనిఖీలు చేపట్టగా, సుమారులక్ష అరవై వేల విలువగల సరుకులు దొరికినట్లు దొరికిన సరుకులను సీజ్ చేసి దామెర పోలీసు బృందానికి అప్పగించినట్లు శ్రీకాంత్ ని అదుపులోకి తీసుకున్నట్లు, పరారీలో ఉన్న మహేందర్ కుమార్ రాజపుత్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపారు. ఈ తనిఖీలు చేపట్టిన వారిలో శ్రీధర్ పోలీస్ ఇన్స్పెక్టర్ మరియు దామెర పోలీస్ బృందం సహకరించినట్లు తెలిపారు.

## చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

### మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు



నడికుడ మార్చి 4 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్థన సమయాని కంటే ముందుగానే పాఠశాలను సందర్శించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ప్రార్థన చేశారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా నిత్యం పాఠశాలలను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని ప్రార్థన జరుగుతున్న విధానాన్ని పరిశీలించి విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు. ఆ తర్వాత పాఠశాలలోనే మధ్యాహ్న భోజన రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టికలను, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు లకావత్ దేవా పాల్గొన్నారు.

## వెర్మి కంపోస్ట్ తయారీ పై నైపుణ్య శిక్షణ




### ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న

వరంగల్ ప్రతినిధి మార్చి4 మేజర్ న్యూస్(సూర్య) కృషి విజ్ఞాన కేంద్రం లో వెర్మి కంపోస్టు(వానపాముల ఎరువు)తయారీపై గ్రామీణ యువ రైతులకు కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రాజన్న మాట్లాడుతూ ఎరువు ద్వారా పంటలు దిగుబడి మరియు నాణ్యత పెంపొందించే వెచ్చని చెప్పారు.డాక్టర్.సిహెచ్.సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త వానపాముల ఎరువు తయారి విధానాన్ని గ్రామీణ యువ రైతులకు తెలియజేసి వివిధ పంటలలో వాటి వాడకాన్ని చెప్పారు. తదుపరి కెవికె వర్మి కంపోస్ట్ యూనిట్ను సందర్శించి వానపాముల రకాలు, బెడ్డు తయారీ పై అవగాహన కల్పించారు. వానపాముల ఎరువుతో పాటు వేర్మీ వాష్ తయారీని వివరించి,ఈ వేర్మీ వాష్ ను పంట వివిధ దశలలో ఉపయోగించి పంటలలో పూత కాతను పెంచవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో మామునూరు, చెన్నారం, సింగారం, ఒంటి మామిడిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు 'యాకాంతం గౌడ్'

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్ రెడ్డి

### ఘనంగా యువ నేత

### యాకాంతం గౌడ్ జన్మదిన వేడుకలు

### పురిటిగడ్డ రుణం తీర్చుకుంటా-చిర్ర యాకాంతం గౌడ్



**బర్త్డే శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ...**

నెల్లికుదురు మార్చి 4 మేజర్ న్యూస్ (సూర్య)నిజమైన ప్రజా సేవకుడు చిర్ర యాకాంతం గౌడ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యువజన విభాగం డివిజన్ అధ్యక్షులు,ప్రముఖ విద్యాసంస్థల అధినేత, న్యూ జనరేషన్ ఆఫ్ డీకేపల్లి వ్యవస్థాపకులు చిర్ర యాకాంతం గౌడ్ 45 వ పుట్టినరోజు వేడుకలు యువజన నాయకులు కొమ్మినేని సందీప్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు.ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాసంస్థను నెలకొల్పి ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకెళ్లిన గొప్ప విద్యావేత్త అని,పురిటి గడ్డ రుణం తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థ నెలకొల్పి నిజమైన ప్రజా సేవకుడుగా ప్రజల గుండెల్లో నిలిచిన చిర్ర యాకాంతం గౌడ్ సేవలు మరువలేనివన్నారు.

పుట్టినరోజు వేడుకల సందర్భంగా మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.విద్యాసంస్థల తో ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించడమే కాకుండా,తన సేవా కార్యక్రమాల ద్వారా మానుకోట ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని యాకాంతం గౌడ్ సేవలను కొనియాడారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పార్టీలకతీతంగా పాల్గొని సంబరాలు జరిపారు.

## భరత్ చంద్రారెడ్డిని ఎమ్మెల్యే మురళినాయక్‌ని కలిసినరాజా గౌడ్



నెల్లికుదురు మార్చి 4 మేజర్ న్యూస్(సూర్య) మండల కాంగ్రెస్ నాయకులువచ్చే జెడ్పిటిసి ఎన్నికలలోబీసీ రిజర్వేషన్ కల్పించినట్లయితే తనకు స్థానం కల్పించాలని మండల కాంగ్రెస్ నాయకులు రాజా గౌడ్ అన్నారు.మంగళవారం హైదరాబాదులోనిడిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డిని తన నివాసంలోఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ తో కలిసి రాజా గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు.పెరుమాండ్ల రాజుగౌడ్ చరవాణిలో మాట్లాడుతూ వచ్చే స్థానిక జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ కేటాయించినట్లయితే తనకుజడ్పిటిసి లో స్థానం కల్పించాలనికోరినట్లు తెలిపారు.ఈ విషయంపైభరత్ చంద్ర రెడ్డి ఎమ్మెల్యే మురళి నాయక్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.